




ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
సోమవారం 02 ఫిబ్రవరి 2026 - పేజీలు 9




## నాన్నతో పాటు తమని చంపాలని చూశారు

**మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె అంబటి మౌనిక**

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: నాన్నతో పాటు తమని చంపాలని చూశారని మీడియా ఎదుట మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె అంబటి

వివరాలు 2లో...

## అంబటి ఫ్యామిలీకి 24 గంటల భద్రత ఇవ్వాలని కోర్టు ఆదేశాలు



**అంబటి ఇంటి చుట్టూ భద్రత పెంపు**

> గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ నేత, కాపు నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి కేసులో హైకోర్టు సీరియస్ అయ్యింది. శాంతిభద్రతలు అదుపులోకి వచ్చేంతవరకూ అంబటి ఫ్యామిలీకి 24 గంటల భద్రత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

అంబటి రాంబాబు సతీమణి విజయలక్ష్మి నిన్న (శనివారం) హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనతోపాటు 60 మందిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని ఆమె అందులో పేర్కొన్నారు. తనకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని, శాంతిభద్రతల సమస్య ఉందని పిటిషన్లో వివరించారు. తనకు 24 గంటలు భద్రత కల్పించాలని, అందుకు అనుగుణంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి కోరారు. ఇవాళ (ఫిబ్రవరి 1, ఆదివారం) హౌస్ మోషన్ పిటిషన్పై విచారణ చేపట్టిన హైకోర్టు.. అంబటి కుటుంబానికి భద్రత కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది.టీడీపీ కార్యకర్తలు బహిరంగంగా ఆయుధాలు చేతబట్టి అంబటి రాంబాబుపై శనివారం హత్యాయత్నం చేయడం కలకలం రేపింది. కర్రలు, రాడ్లు, కోడిగుడ్లతో దాడి చేస్తూ అంబటి ఇంటి వద్ద టీడీపీ రౌడీలు రెచ్చిపోయారు. కార్యాలయంలోనూ విధ్వంసం సృష్టించారు. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. తుదకు పెట్రోల్ పోసి నిప్పంటించారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కుట్ర బెడిసి కొట్టడంతో దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఏకంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు పాలకులు బరి తెగించారు.ఈ క్రమంలో వందలాది మంది పోలీసుల సమక్షంలోనే మాజీ మంత్రి ఇంటిపై దాడికి దిగినా వారు

వివరాలు 2లో...

## అంబటి రాంబాబుకు జిజిహెచ్‌లో వైద్య పరీక్షలు

2లో

### రెండో రోజు వైభవంగా కొనసాగిన

- విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు
- విజ్ఞాన్స్ వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్
- ముఖ్య అతిథిగా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ

## విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే26



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఒకటి కాదు... రెండు కాదు.. ఏకంగా 50కిపైగా ఈవెంట్లు. కనుచూపు మేర ఎటువైపు చూసినా విద్యార్థులు క్రీడాసాంస్కృతిక సంబరాల్లో మునిగిపోయారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, చెస్, అథ్లెటిక్స్‌తో పాటు క్లాసికల్ డాన్స్ సోలో, వెస్ట్రన్, ఫోక్ గ్రూప్, వెస్ట్రన్ డాన్స్ గ్రూప్, కర్ణాటిక్ వోకల్ సోలో, సింగింగ్ ఐడల్‌లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్ (ఫోక్, దేశభక్తి గీతాలు), మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్ సోలో, ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్, స్పెల్‌బీ... ఇలా అనేక విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఒకరితో ఒకరు "నువ్వా నేనా" అన్నట్లుగా పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి రెండో ఎడిషన్ "విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే26" రెండో రోజు ఆదివారం సందడి సందడిగా సాగింది. క్రీడా మైదానాల నుంచి సాంస్కృతిక వేదికల వరకూ ఎక్కడ చూసినా విద్యార్థుల ఉత్సాహం, కేరింతలు, చప్పట్ల శబ్దాలతో యూనివర్సిటీ ప్రాంగణం



2లో



## వైసిపి ఒక నీచ పార్టీ

**- ఆ పార్టీని రద్దు చేయాలి - ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లాంటి నీచ పార్టీని ప్రజలు ఇంతవరకు చూడలేదని, ఆ పార్టీ పేరు చెప్పటానికే సిగ్గుపడుతున్నానని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. గుంటూరు నగరంపాలెం లోని ఆయన స్వగృహంలో ఆదివారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో కన్నా మాట్లాడారు. వైసీపీ పార్టీపై, పార్టీ అధినేత జగన్, పార్టీ నాయకులపై నిప్పులు చెరిగారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో

2లో



## ఉద్యోగుల సమష్టి కృషితో సమస్యలకు పరిష్కారం

- ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్
- గుంటూరు లో స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 1 ఉద్యోగులు సమిష్టిగా ఉంటే సమస్యలు సత్వరం పరిష్కరించే అవకాశం

2లో

### హోరాహోరీగా రాష్ట్రస్థాయి

**సీనియర్ విభాగంలో వైయస్సార్ జిల్లా ఎడ్ల జత ఫస్ట్**

## ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**మాచవరం , మేజర్ న్యూస్:** మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి 70 కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఆదివారం సీనియర్ విభాగంలో జరిగాయి. 7 జతలు పాల్గొనటం జరిగింది. కడప జిల్లా చౌటపల్లె, మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి ఎడ్ల జత 3042.09 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. తెలంగాణ హుజూర్నగర్ జిల్లా సుంకి సురేంద్ర రెడ్డి ఎడ్ల జత 3013.07 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానంలో నిలిచింది.

మిగతా 02



# రెండో రోజు వైభవంగా కొనసాగిన
# విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే26





మొదటి పేజీ తరువాయి

కళకళలాడింది. ఆదివారం జరిగే ముగింపు వేడుకలకు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లవరపు సూర్యతేజ (ఐఆర్‌ఎంఎస్) ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నేడు రూ.5 లక్షల నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేయనున్నారు.

### క్రీడలకు సమయం కేటాయించాలి : ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. శారీరక




ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువుపై దృష్టి పెట్టినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఇలాంటి బాల మహోత్సవాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి, క్రమశిక్షణ, సహకారం వంటి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు.

### పోటాపోటీగా క్రీడలు  కళలతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడుతున్నారు. క్రీడా పోటీలలో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, చెస్, అథ్లెటిక్స్ (100 మీటర్లు, 800 మీటర్లు, 4“100 మీటర్లు రిలే, లాంగ్‌జంప్, షాట్‌పుట్) వంటి విభాగాల్లో ఉత్కంఠభరితమైన పోటీలు జరిగాయి. నృత్యసంగీత విభాగంలో క్లాసికల్ డాన్స్ సోలో, వెస్ట్రన్, ఫోక్ గ్రూప్, వెస్ట్రన్ డాన్స్ గ్రూప్, కర్ణాటిక్ వోకల్ సోలో, సింగింగ్ ఐడల్‌లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్ (ఫోక్, దేశభక్తి గీతాలు), మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్ సోలో ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నాటకసాహిత్య విభాగంలో స్కిట్, మైమ్, ఎలక్యూషన్ (తెలుగు, ఇంగ్లీష్), ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్, స్పెల్‌బీ వంటి పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను చాటిచెప్పాయి. సృజనాత్మక కళలుఫ్యాషన్ విభాగంలో ఆన్ ద స్పాట్ పెయింటింగ్, క్లే మోడలింగ్, ట్రెడిషనల్ అండ్ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజేతలకు ముగింపు కార్యక్రమంలో ట్రోఫీలు, ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హోరాహోరీగా రాష్ట్రస్థాయి
## ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

మొదటి పేజీ తరువాయి

నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల, బోర్ రెడ్డి కేశవరెడ్డి  ఎడ్ల జత 3002.09అడుగుల దూరాన్ని లాగి 3వ స్థానంలో నిలిచింది. విజయవాడ వల్లభనేని మోహన్ రావు, కాసినేని రాజా చౌదరి గన్నవరం ఎడ్ల జత 2864 అడుగుల దూరాన్ని లాగి 4వ స్థానంలో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా టంగుటూరు మక్కెన కోటేశ్వరావు, ఘంటసాల మేక కృష్ణమోహన్ కంబైండ్ ఎడ్ల జత 2803.08 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానంలో నిలిచింది. కడప జిల్లా చౌటపల్లె  మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి ఎడ్ల జత 2727.03 అడుగులదూరాన్ని లాగి ఆరో స్థానంలో బాపట్ల జిల్లా వేటపాలెం అత్తోట శిరీష చౌదరి శివరామకృష్ణ చౌదరి ఎడ్ల జత 2292.10 అడుగుల దూరాన్ని లాగి ఏడో స్థానంలో నిలిచింది. వరుసగా బహుమతులు రాయల ఎన్ఫీల్డ్ హంటర్ 350 బుల్లెట్ బండి, హెచ్‌ఎఫ్ డీలక్స్ హీరో కంపెనీ మోటార్ సైకిల్, 60వేలు, 40 వేలు 30వేలు 20 వేలు 10వేలు నగదు తో పాటు షీల్డ్ ను కూడా అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా సంఘం కమిటీ సభ్యులు అందజేశారు. న్యాయమేతలగా దుర్గి కి చెందిన దుగ్గి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఎడ్ల బలప్రదర్శన పోటీలకి వచ్చిన ఎడ్ల జత రైతులకు ఉచిత భోజనం అందజేశారు.

## వైసిపి ఒక నీచ పార్టీ

మొదటి పేజీ తరువాయి

సంపాదనే  ధ్యేయం గా మాజీ సీఎం జగన్ పనిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని ఇప్పటికీ చెప్పటం సిగ్గుచేటు అన్నారు. మాజీ మంత్రిగా ఉన్న అంబటి రాంబాబు సభ్య సమాజం సిగ్గుపడేలా బూతులు మాట్లాడటం బాధాకరం. సీఎం చంద్రబాబు నాయుడు  రికార్డులను బ్రేక్ చేసే నాయకుడు పుట్టలేదని కితాబు ఇచ్చారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ నాయకులు.. పొడుస్తాం.. చంపుతాం.. అంటూ జపం చేస్తూ ఉన్నారని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం జగన్ ఒక్క అవకాశం పేరుతో ప్రజలను మోసం చేశారు. అరాచక శక్తులు రాజకీయాల్లో ఉండే అవకాశం లేదు. వైసిపి పార్టీని రద్దు చేయాలని ఈ సందర్భంగా కన్నా డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యి విషయాన్ని డైవర్ట్ చేయటం కోసమే ఈ గొడవలు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి ఎన్ని కుట్రలు చేసినా కల్తి లడ్డు విషయాన్ని ప్రజలు మర్చిపోరని కన్నా పేర్కొన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చటం సబబు కాదన్నారు. రంగా ప్రజానాయకుడు... అంబటి చిల్లర నాయకుడు అని కన్నా మండిపడ్డారు. తమ అధినాయకుల్ని  నోటికి అడ్డు అదుపు లేకుండా బూతులు తిడితే... టిడిపి నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని ఈ సందర్భంగా కన్నా హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ వందనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమష్టి కృషితో సమస్యలకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

కలుగుతుందని ఏపీ ఎన్జీవో, ఏపీ జెఏసి అధ్యక్షులు విద్యాసాగర్ స్పష్టం చేశారు. ఆదివారం హిందూ కళాశాల హైస్కూల్ సమావేశ మందిరంలో స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యాశాఖలో కీలక భూమిక పోషించే మినిస్ట్రీయల్ ఉద్యోగులు సమస్యలు అపరిష్కృతంగా  ఉన్నాయని, సిబ్బంది కొరత వల్ల ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు దశాబ్దాల తరబడి ఇక్కడ ఉద్యోగుల నియామకం చేయకపోవడంతో పని విభజన లో ఇబ్బందులు వస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా పదోన్నతులు లేక ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని ఆయా సమస్యలు పరిష్కరించేందుకు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంది అన్నారు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని అయితే ఉద్యోగులు ఇందుకు సహకారం అందించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్జెడి డీఈఓ కార్యాలయాల్లో మినిస్ట్రీయల్ విభాగం ఉద్యోగులు 1500 మందికి పైగా ఉన్నారని వారి వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం, పదోన్నతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులంతా ఏకతాటిపై నిలిచి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు. ఏపీ ఎన్జీవో ఇందుకు సంఘీభావం తెలియజేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డివి రమణ మాట్లాడుతూ న్యాయపరమైన డిమాండ్స్ ప్రభుత్వం పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షులు పద్మకుమారి, శ్రీనివాసరావు, స్వాములు ,కే శ్రీనివాసు, వేణుగోపాలరావు వెంకటప్పయ్య, రాజేంద్ర ,ముత్యాల నాయుడు సత్యనారాయణ, రవి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వజ్ర బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి ఫ్యామిలీకి 24 గంటల భద్రత ఇవ్వాలని కోర్టు ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

చోద్యం చూస్తూ మిన్నకుండి పోవడం విస్తుగొలుపుతోంది. వందల మంది రౌడీలు ఒకేసారి అంబటి రాంబాబు ఇంటిపైకి దాడి చేసి విధ్వంసం సృష్టించారు. ఆయనపైనా దాడి చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి అర్ధరాత్రి దాటినా విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఒక పథకం ప్రకారం అంబటి రాంబాబును భౌతికంగా నిర్మూలించాలన్న తెలుగుదేశం పార్టీ కుట్రలో భాగంగా గూండాలను పంపించి ఆయనపై ఉదయం నుంచి దాడి చేయడానికి టీడీపీ ప్రయత్నాలు చేసిందనే ఆరోపణలున్నాయి.

## నాన్నతో పాటు తమని చంపాలని చూశారు

మొదటి పేజీ తరువాయి

మౌనిక ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న టీడీపీ గూండాలు ధ్వంసం చేసిన అంబటి రాంబాబు ఇంటిని ఆదివారం వైఎస్సార్సీపీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా అంబటి మౌనిక మీడియాతో మాట్లాడారు. మా నాన్నపై హత్యాయత్నం జరిగింది. మా నాన్నను రాడ్లతో చంపేందుకు యత్నించారు. టీడీపీ మహిళా ఎమ్మెల్యే దగ్గరుండి దాడులు చేయించారు. ఇంట్లో మహిళలు, పిల్లలు ఉన్నారని తెలిసి.. మా ఇంట్లో చొరబడి దారుణంగా దాడులు చేశారు. మాపై కూడా హత్యాయత్నం జరిగింది.‘ అని వాపోయారు.

## అంబటి రాంబాబుకు జిజిహెచ్‌లో వైద్య పరీక్షలు



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్ట్ అయిన మాజీమశీత్రి అంబటి రాంబాబుకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే విధి నిర్వహణకు ఆటంకం కలిగించారని నల్లపాడు స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ మరొక ఫిర్యాదు చేశారు. రెండు ఫిర్యాదులపై పోలీసులు పలు సెక్షన్ల పై కేసు నమోదు చేశారు. ఆదివారం సాయంత్రం భద్రతా వలయం మధ్య అంబటిని పోలీసులు అతని ఇంట్లో అరెస్ట్ చేశారు. సురక్షితంగా ఇంటి నుంచి వజ్రా వాహనంలో నల్లపాడు స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద సౌత్ డిఎస్పి భానోదయ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. స్టేషన్లోకి పోలీసులు ఎవరిని అనుమతించలేదు. అంబటి వద్దకు మధ్యాహ్నం సమయంలో ఒక లాయర్ ను మాత్రం అనుమతించారు. సాయంత్రం కట్టుదిట్టమైన భద్రత వలయం మధ్య అంబటి రాంబాబును నల్లపాడు పోలీసులు జిజిహెచ్ కు తీసుకువచ్చారు. వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట అతన్ని హాజరుపరచనున్నారు. ఈ నేపథ్యంలో సర్వత్ర ఉత్కంఠత నెలకొంది. అంబటికీ బెయిల్ ఇస్తారా... లేదా అనే అంశంపై వైసీపీ శ్రేణులు కలవరపాటులో ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద హైడ్రామా నడిచింది. మాజీ హోంమంత్రి సుచరిత తో పాటు పలువురు వైసిపి నాయకులు ఎస్పీ కార్యాలయం దగ్గరకు వచ్చారు. తమ నాయకుడు అంబటి రాంబాబును పట్టాభిపురం పోలీస్ కు తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే ఘర్షణ అనే పద్యంలో టిడిపి శ్రేణుల దాడిలో ధ్వంసం అయిన అంబటి రాంబాబు గృహాన్ని, కారును సోమవారం  పలువురు వైసిపి నాయకులు పరిశీలించారు. ఇంటిపై దాడి చేసే విషయాన్ని వారు ఖండించారు.  అంబటి ఇంటి వద్ద వెస్ట్ డి.ఎస్.పి అరవింద్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. వైద్య పరీక్షల అనంతరం అంబటిని కోర్టులో హాజరు పరుస్తారు అనే సమాచారం తెలియటంతో వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో కోర్టు వద్దకు చేరుకున్నారు. పోలీసులు భద్రత ప్రమాణాల దృష్ట్యా ఎవరిని లోపలికి అనుమతించలేదు. ఈ నేపథ్యంలో పోలీసులకు, లాయర్లకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు మాజీమంత్రి విడదల రజిని నీ పోలీసులు లోపలికి అనుమతించినట్లు సమాచారం. రానున్న రోజుల్లో ఈ రాజకీయ వ్యవహారం ఎలాంటి మలుపు తిరుగుతుందోనని... ఎన్ని అనర్థాలకు దారితీస్తుందోనని గుంటూరు నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**– శాసనసభ్యులు యరపతినేని**
**– టీటీడీ పాలకమండల సభ్యులు జంగా కృష్ణమూర్తి**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, తిరుమల తిరుపతి బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. గత డిసెంబర్ 20న తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. పల్నాడు ప్రాంతం సస్యశ్యామలగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ కళ్యాణ మహోత్సవం జరిగిందన్నారు. టీటీడీకి సంబంధించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు పిడుగురాళ్ల పట్టణంలో నిర్వహించటం పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని వృత్తుల వారు పాల్గొనటం గర్వించదగ్గ విషయం అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ దాచేపల్లి



మండలం గ్రామాలపాడు గ్రామంలో 18 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల రూపాయలతో నాయకురాలు నాగమ్మ నిర్మించిన సైవా దేవాలయాన్ని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు జీవనోర్ధారణ చేయడం జరిగిందన్నారు. వేద పాఠశాల, వృద్ధాశ్రమం, కళ్యాణ మండపం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఏర్పాట్లు చేయటానికి పెద్దలు నిశ్చయించారు. పల్నాటి చరిత్రను పరిరక్షించాలని ఉద్దేశంతో పల్నాడు ప్రాంతంలోని దర్శనీయ స్థలాలనూ అభివృద్ధి చేసి టూరిజం ప్రాంతాలుగా గౌరవ శాసనసభ్యులు అండదండలతో పూర్తిచేస్తామన్నారు. కళ్యాణ మహోత్సవానికి హాజరైన మహిళా మణులకు, భక్తులకు, దేవస్థానం నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారులు, దేవస్థానం కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# నేడు పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్

**– పి.జి.ఆర్.ఎస్ అర్జీ స్థితిని 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు**
**– మీకోసం వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్), రెవెన్యూ క్లినిక్ లను సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటికప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజులలో పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారులు సమర్పిస్తామని వివరించారు.

**రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు...**

రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. మొదటి కౌంటర్లో కొత్త డి పట్టా మంజూరు, డి పట్టాదారుని పేరు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయుట, ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల ఆక్రమణ, నిషేధిత భూములు 22 (ఏ) నుండి తొలగించుట, కొత్త ఇండ్ల స్థలము పట్టాకు అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. రెండవ కౌంటర్లో భూ సేకరణ సమస్యలు, సి.ఆర్.డి.ఏ సమస్యలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం, పౌర సరఫరాలకు సంబంధించిన అంశాలు, ఎఫ్ఎంసి, కులం, పుట్టిన తేదీ, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సర్టిఫికెట్లకు, మీ సేవకు సంబంధించినవి తీసుకోవడం జరుగుతుందన్నారు. మూడవ కౌంటర్లో సుమోటో సవరణలు, ప్రైవేటు భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయుట, కొరిలేషన్ సవరణలు, ఆర్ఓఆర్ సమస్యలు, సివిల్ తగాదాలు, భూమి మార్పిడి – వ్యవసాయం నుండి వ్యవసాయేతర అంశాలు సమర్పించాలన్నారు. నాలుగవ కౌంటర్లో రీసర్వే సమస్యలు, సర్వే సబ్ డివిజన్ ఎఫ్ లైన్ హద్దులకు, ఇతర సర్వే సమస్యలకు సంబంధించిన అంశాలు సమర్పించాలని తెలిపారు.

**మీకోసం వెబ్ సైట్ లో ఆర్జీలు సమర్పించవచ్చు...**

ప్రజలు తమ సమస్యలను మీకోసం వెబ్ సైట్ లోను అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.

# కోటప్పకొండ గౌడ సత్రం అధ్యక్షుని ఎన్నిక



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** పల్నాడు ప్రాంతానికి చెందిన కోటప్పకొండ గౌడ సంఘం సత్రం లో జరిగిన సమావేశంలో సత్రం నూతన అధ్యక్షుడు గా పామర్తి సాంబశివరావుని ఎన్ను కోవటం జరిగింది. అనంతరం సంఘ సత్రానికి సంబంధించిన అభివృద్ధి గురించి త్వరలో జరగబోయే శివరాత్రి పండుగ పర్వదినాన చేయు కార్యకలాపాల గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి తుళ్ళూరు శ్రీనివాసరావు (గుంటూరు గౌడ సంఘం అధ్యక్షులు), వాకా సాంబశివరావు (గుంటూరు జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు), తుళ్ళూరు మాధవరావు (తెనాలి పట్టణ గౌడ సంఘం నాయకులు), జోగి నాగేశ్వరరావు (రాష్ట్ర గౌడ సంఘం నాయకులు), వేముల వెంకటాచలం(రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి), వీరంకి రంగారావు (గీత బందు సేవ ట్రస్ట్ అధ్యక్షులు), కంచెర్ల తిరుపతి రావు గారు (కౌండిన్య చారిటబుల్ ట్రస్ట్ కోటప్పకొండ సత్రం అధ్యక్షులు),బెల్లంకొండ సైదులు(పల్నాడు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు), వీరంకి వెంకటరమణ(గుంటూరు జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి), యారగని వెంకట లడ్డు (పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు), వీరంకి రామకోటేశ్వరరావు(పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం ప్రధాన సలహాదారులు),పోచుమల్ల కొండలు (పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం ప్రధాన సలహాదారులు), యడవల్లి కోటేశ్వరరావు (పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం కోశాధికారి),యడవల్లి నవీన్ కుమార్ (పిడుగురాళ్ల పట్టణ గౌడ సంఘం యూత్ అధ్యక్షులు) గౌడ కుటుంబ సభ్యులు హాజరు అయి నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని గౌడ సంఘం నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

## రేపు భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం

# 20వ వార్షికోత్సవ మహోత్సవం

**ఏర్పాట్లను పరిశీలించిన మాజీ జడ్పీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి లోని భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవ మహోత్సవం ఈనెల 3వ తేదీ మంగళవారం ఘనంగా నిర్వహించనునట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు. ఆదివారం ఆయన వార్షికోత్సవ ఏర్పాట్లను రామినేని ఫౌండేషన్ ఛైర్మన్ ధర్మ ప్రచారక్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ ఛైర్మన్ పాతూరి నాగభూషణం మాట్లాడుతూ... ఫిబ్రవరి మూడో తేదీ మంగళవారం భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా 20వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 5:15 గంటలకు బాబా వారికి కాగడ హారతి, 6 గంటలకు పాలాభిషేకం, 8 గంటలకు బాబా వారికి అన్నాభిషేకం,



ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఉదయం 10 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా సినీ సంగీత గాయనీ, గాయకుల చే సంగీత విభావరి, ప్రముఖ కళాకారులచే హాస్యవల్లరి, డూప్ స్టార్స్, టాకింగ్ డాల్, మిమిక్రీ తో పాటు ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్షికోత్సవ మహోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు విచ్చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని, కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కాగలరని పాతూరి నాగభూషణం కోరారు.

# అభివృద్ధిని తట్టుకోలేక అంబటి రాంబాబు బూతుల పర్వం

**తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ను కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేకనే వైసిపి నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బూతులతో దూషిస్తున్నాడని తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య విమర్శించారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఆకుల జయ సత్య ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఖండించారు. ఐదేళ్ల పాటు వైసీపీ నేతల బూతు రాజకీయాలను భరించామని అన్నారు. ఇకపై భరించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. పార్టీలో కార్యకర్తలను రెచ్చగొట్టే దుశ్చర్యలకు పాల్పడటం సిగ్గు చేటని విమర్శించారు. సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న చంద్రబాబును విమర్శించే స్థాయి అర్హత అంబటి రాంబాబుకు లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఇటువంటి సమయంలో ఈ వ్యాఖ్యలు చేయటం దారుణమని అన్నారు. ఇకనైనా అంబటి పద్ధతి మార్చుకోకుంటే తెలుగు మహిళలు రోడ్డుపైకి వచ్చి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తేల్చి చెప్పారు.

# కోర్టుల్లో వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

**- వల్నరబుల్ విట్నెస్ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ గీతా మిట్టల్**




**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** లైంగిక నేరాల బాధితులు, పిల్లలు, బెదిరింపుల మధ్య ఉన్న సాక్షులు మళ్లీ మానసిక వేదనకు గురికాకుండా, వారి వాంగ్మూలాలను సురక్షితమైన, భద్రమైన, పిల్లల అనుకూల వాతావరణంలో నమోదు చేసేందుకు అన్ని కోర్టుల్లో వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్లు, ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా నియమించిన వల్నరబుల్ విట్నెస్ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ గీతా మిట్టల్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు నియమించిన వల్నరబుల్ విట్నెస్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వల్నరబుల్ విట్నెస్ సెంటర్ల కమిటీ సహకారంతో ఆదివారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఎస్.ఆర్. శంకరన్ హాల్‌లో న్యాయాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ గీతా మిట్టల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలు, వికలాంగులు, దుర్వినియోగానికి గురైన బాధితులు వంటి వల్నరబుల్ సాక్షులకు అనుకూలమైన కోర్టు వాతావరణాన్ని కల్పించడమే కమిటీ లక్ష్యమని చెప్పారు. స్క్రీన్లు, అనువాదకులు, విరామాలు, సహాయక వ్యక్తులు వంటి ప్రత్యేక చర్యలను వినియోగించి, నిందితుడి హక్కులకు భంగం కలగకుండా న్యాయమైన వాంగ్మూలం అందేలా చూడాలని పేర్కొన్నారు. సాక్షులు నిందితులను ఎదుర్కోకుండా ప్రత్యేకంగా వేచి ఉండే గదులు, వీడియో కాన్ఫరెన్స్ గదులు, సహాయక వ్యక్తుల వినియోగం, నిందితులతో ముఖాముఖి కలవకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రధాన కోర్టు ప్రాంతానికి దూరంగా, పిల్లలకు అనుకూలంగా బొమ్మలు, ఆటవస్తువులు, పుస్తకాలు ఉండే విధంగా అన్ని వయస్సుల వారికి తగిన ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాక్షుల భద్రత కోసం ప్రత్యేక ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండాలని అన్నారు. వాంగ్మూలం సమయంలో తల్లిదండ్రులు, సంరక్షకులు లేదా కౌన్సిలర్ వంటి నియమిత సహాయక వ్యక్తి సాక్షితో పాటు ఉండవచ్చని చెప్పారు. సాక్షుల పేరు, చిరునామా, పాఠశాల లేదా గుర్తింపు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టకుండా కఠినంగా నిషేధించాలని ఆమె స్పష్టం చేశారు. న్యాయమూర్తులు, కౌన్సిలర్లు సహా సిబ్బంది అంతా పిల్లలు, లైంగిక దాడి బాధితులు వంటి వల్నరబుల్ వ్యక్తులతో వ్యవహరించే తీరుపట్ల తగిన శిక్షణ పొందాలని ఆమె తెలిపారు. దర్యాప్తు లేదా తీర్పు సమయంలో సరళమైన, అర్థమయ్యే భాషను ఉపయోగించాలని, అవసరమైతే అనువాదకులు, సంకేత భాష నిపుణులు, ప్రత్యేక ఉపాధ్యాయులను వినియోగించాలని సూచించారు. ప్రశ్నలు అర్థం చేసుకునే సామర్థ్యంపై దృష్టి పెట్టి, మానసిక వేదనను తగ్గిస్తూ, నిరంతర సహాయాన్ని అందించాలని పేర్కొన్నారు. సాక్షుల హక్కులు, నిందితుడికి న్యాయమైన విచారణ హక్కు మధ్య సమతుల్యత ఉండాలని ఆమె నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరికీ సమానత్వం, న్యాయానికి చేరువ కల్పించాలనే చట్ట బద్ధతను పాటించాలని న్యాయాధికారులను ఆమె కోరారు. వల్నరబుల్ సాక్షులు సివిల్ లేదా క్రిమినల్ కేసుల్లో, కుటుంబ వివాదాల్లో, కస్టడీ వివాదాల్లో, లైంగిక దుర్వినియోగ బాధితులుగా, పితృత్వ కేసుల్లో, జువెనైల్ జస్టిస్ బోర్డుల ముందు, చిల్డ్రన్స్ కోర్టుల్లో హాజరవుతారని ఆమె తెలిపారు. విడబ్ల్యూ డీసీ ల వినియోగం క్రిమినల్ కేసులకే కాకుండా సివిల్ కేసులు, కుటుంబ కోర్టులు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, చిల్డ్రన్స్ కోర్టుల వంటి ఇతర న్యాయ విభాగాలకు కూడా అనుమతించాలన్నారు. అన్ని న్యాయ విభాగాల్లో వల్నరబుల్ సాక్షుల వాంగ్మూలాల రికార్డింగ్‌కు అనుమతి ఇవ్వాలని ఆమె సూచించారు. పిల్లలు పలు ఇంటర్వ్యూలు ఎదుర్కోవడం, ట్రయల్‌కు ముందు దీర్ఘకాలం వేచిచూడటం, కోర్టు ఆలస్యాలు, నిందితుడిని ఎదుర్కోవడం, క్లిష్టమైన న్యాయ భాషలో ప్రశ్నలు, అవసరం లేని ప్రశ్నలు, నిజాయితీగా ఇచ్చిన సమాధానాలను నమ్మశక్యం కానివిగా చూపించడం వంటి కారణాల వల్ల పూర్తి స్థాయిలో తమ వాంగ్మూలాన్ని ఇవ్వలేకపోతున్నారని ఆమె అన్నారు. అనుచిత ప్రశ్నలు, న్యాయవాదుల అడ్డంకులు, పెద్దలు ఎలా సమాధానం చెప్పాలనే సూచనలు, సాక్షులను ఇబ్బంది పెట్టేలా రూపొందించిన క్రాస్ ఎగ్జామినేషన్, అనుమతికి సంబంధించిన పరిమితులు, కథనాలను మార్చుకోవాల్సిన పరిస్థితులు, మానసిక వేదన వల్ల ప్రక్రియ ఆలస్యం కావడం వంటి సమస్యలను ఆమె



వివరించారు. నేరస్తుడిని ఎదుర్కోవడం, హింసాత్మక అనుభవాలను మళ్లీ చెప్పుకోవడం, దూషణాత్మక క్రాస్ ఎగ్జామినేషన్ వల్ల ద్వితీయ మానసిక గాయాలు కలుగుతున్నాయని చెప్పారు. దర్యాప్తు నుంచి తీర్పు వరకు వివిధ దశలలో పాటించాల్సిన మార్గదర్శకాలను అనేక న్యాయ తీర్పులు నిర్దేశించాయని, వాటిని పోలీసులు, వైద్యులు, మేజిస్ట్రేట్లు తప్పనిసరిగా పాటించాలని ఆమె తెలిపారు. ఈ మార్గదర్శకాలు ఐక్యరాజ్యసమితి మార్గదర్శకాలు, అంతర్జాతీయ పత్రాలు, భారతదేశంలోని చట్టాలు, అలాగే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, కెనడా, దక్షిణాఫ్రికా, యూకే, యూఎస్ఎ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల న్యాయ తీర్పుల ఆధారంగా రూపొందించబడ్డాయని ఆమె చెప్పారు. ఈ అన్ని అడ్డంకులను అధిగమించేందుకే వల్నరబుల్ విట్నెస్ కోర్ట్‌రూమ్‌లను ఆలోచించి అమలు చేస్తున్నామని జస్టిస్ గీతా మిట్టల్ తెలిపారు. కోర్టుకు ముందు సందర్శన, కోర్టు హాజరు, వాంగ్మూలం, క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో న్యాయ మూర్తులు నాయకత్వం చూపుతూ సాక్షులతో నేరుగా మమేకం కావాలని, గౌరవంతో వ్యవహరించాలని, ప్రశ్నలు న్యాయంగా, వయస్సుకు తగినట్లుగా ఉండాలని, సాక్షుల గౌరవం, ఆత్మగౌరవం మొత్తం ప్రక్రియలో కాపాడాలని ఆమె సూచించారు. గుంటూరు విచ్చేసిన జస్టిస్ గీత మిట్టల్ కు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వల్నరబుల్ విట్నెస్ డిపోజిషన్ సెంటర్ల కమిటీ అధ్యక్షులు జస్టిస్ జి. రామకృష్ణ ప్రసాద్, న్యాయ మూర్తులు జస్టిస్ ఆర్. రఘునందన రావు, జస్టిస్ వి. సుజాత, జస్టిస్ ఎస్. సమత, జస్టిస్ వి. గోపాల కృష్ణ, జస్టిస్ కిరణ్మయి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. కళ్యాణచక్రవర్తి, ఇతర జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ అధికారులు, పోలీస్ అధికారులు సరిత, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి మార్గ ప్రచారకుడు సంత్ రవి దాస్ వారి జయంతి కార్యక్రమం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా బిజెపి కార్యాలయం వాజ్ పేయి భవన్లో భక్తి మార్గ ప్రచారకుడు సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ దార అంబేద్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య పాల్గొని మాట్లాడుతూ భావితరాలకు సంతు రవిదాస్ గురించి ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తక్కువ స్థాయి కులంలో పుట్టినప్పటికీ వారి ఆలోచనలు, వారి భావనలు చాలా ఆదర్శంగా ఉండేవి. చెప్పులు కుట్టే స్థాయి నుంచి అత్యుత్తమ బోధనలు చెప్పే స్థాయి వ్యక్తిగా పెరగటం చాలా గొప్ప విషయమన్నారు. ఎం ఆర్పీ ఎస్, ఎంఎస్పీ గుంటూరు నగర అధ్యక్షులు దావులూరు కుమార్, కార్యక్రమ కో - కన్వీనర్ గట్టుపల్లి అబ్రహం, ఏసోబు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి



దర్శనపు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేరీ సరోజినీ, కార్యక్రమంలో బీజేపీ నాయకులు బిట్రా వెంకట శివన్నారాయణ, వల్లూరు జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**కమిషనర్ కె.మయూర్ అశోక్**



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బడ్జెట్ దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేస్తుంది

**- జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా కార్యాలయంలో కేంద్ర బడ్జెట్‌పై అవగాహన, ప్రత్యక్ష వీక్షణ,సమగ్ర సమీక్ష సమావేశం బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కేంద్ర బడ్జెట్ ప్రసారాన్ని పార్టీ నాయకులు, ఆర్థిక నిపుణులు, వ్యాపార వర్గాలు ప్రత్యక్షంగా వీక్షించారు. బడ్జెట్ ప్రసారం అనంతరం కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన పలు కీలక అంశాలపై లోతైన సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈసమీక్ష సమావేశం భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన, అలాగే బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి, బడ్జెట్ సమీక్ష కార్యక్రమానికి జోనల్ ఇంచార్జ్ వల్లూరు జయప్రకాష్ గారి మార్గదర్శకత్వంలో జరిగింది. సమావేశంలో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, రైతు సంక్షేమం, పరిశ్రమలు, ఎం ఎస్ ఎం ఈలు, వ్యాపార రంగం, స్టార్టప్స్, మౌలిక వసతులు, రహదారులు, రైల్వేలు, విద్య, ఆరోగ్యం, యువత ఉపాధి, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, బలహీన వర్గాల సంక్షేమం వంటి అన్ని రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈకార్యక్రమంలో ప్రముఖ ఆడిటర్లు కేవీ బ్రహ్మం, మన్నవ శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు, భారతీయ వికాస్ పరిషత్ అధ్యక్షులు బైరిశెట్టి మల్లికార్జునరావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ, పొగాకు బోర్డు చైర్మన్



సి.హెచ్. యశ్వంత్, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, జాతీయ స్పైసెస్ బోర్డు సభ్యులు కొత్తూరి వెంకట సుబ్బారావు, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ, సీనియర్ నాయకులు పాలపాటి రవికుమార్, ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చరక కుమార్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంతెటి బ్రహ్మయ్య, డా. శనక్కాయాల ఉమాశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ, బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు విమలాదేవి, మేరీ సరోజినీ, సాధు రామకృష్ణ, బీజేపీ జిల్లా కార్యదర్శులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బీసీవై రాష్ట్ర మహిళా కమిటీ కోకన్వీనర్‌గా

## స్వాతి కాగితాల నియామకం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) రాష్ట్ర మహిళా కమిటీ కోకన్వీనర్‌గా గుంటూరు జిల్లాకు చెందిన స్వాతి కాగితాలను పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నియమించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ మహిళా సమస్యలపై ఆమెకున్న అవగాహనను గుర్తించిన పార్టీ నాయకత్వం ఈ బాధ్యతను అప్పగించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో ఆమె వెల్లడించింది..ఈ నియామకంపై స్వాతి కాగితాల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మహిళా కమిటీ కోకన్వీనర్‌గా తనకు అవకాశం కల్పించినందుకు పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కన్వీనర్‌కు సహకరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తిని పార్టీతో అనుసంధానం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా సామాజిక, రాజకీయ రంగాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు రాజకీయ, బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రగతిశీల కార్మిక సమైక్య



**గురజాల మేజర్ న్యూస్ :** స్థానిక గురజాల వీఎంఎఎస్ క్లబ్ ఆవరణమునందు ప్రగతిశీల కార్మిక సమైక్య ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి బూసిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ భవన కార్మికులు ప్రతి ఒక్కరూ తమ తమ యొక్క హక్కులను వినియోగించుకోవాలని మరి ముఖ్యంగా భవన కార్మికుల యొక్క వేతనం భవన కార్మికుల యొక్క భద్రత భవన కార్మికుల యొక్క జీవన విధానాన్ని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో తాళ్లూరు తామస్ మాట్లాడుతూ భవన కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఏమి చేయాలో తెలియక భవన కార్మికుల యొక్క యజమాని పట్టించుకోకపోతే యూనియన్ అనేది చాలా ముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో గురసాల దాస్ మేస్త్రి కృష్ణ మురళి చింతకాయల పేతురు పాముల రత్నబాబు కత్తి మహేష్ కలకండ వెంకయ్య భవన కార్మికులు పాల్గొన్నారు.

# నెల్లూరి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని నెల్లూరు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ముప్పాళ్ళ మండలం నార్నేపాడుగ్రామంలో జిఎంఆర్ మెమోరియల్ పబ్లిక్ స్కూల్ నందు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముప్పాళ్ళ మండలం లో ఉన్నటు వంటి వివిధ గ్రామంలో నివసిస్తున్న ప్రజలు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం పరుచుకున్నారు. ఈ వైద్య శిబిరంలో నెల్లూరు సూపర్ స్ప్రెషలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ నెల్లూరు రమేష్ మరీయు డాక్టర్ బెల్లం అనూష డాక్టర్ కె. హరికృష్ణ వారిచే వైద్య శిబిరంలో పాల్గొన్నన్నారు. ఈ శిబిరం లో సుమారు గా 250 మంది పైగా రోగులకు పాల్గొన్నాని మెదడు, నరములు, వెన్నెముక మరియు చర్మ సంబంధిత జనరల్ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా పర్యావరణ సంరక్షణలో భాగంగా శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక మొక్కను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరనికి గ్రామ పెద్దలు జెట్టి నాగమల్లేశ్వరరావు కోటయ్య స్వామి గ్రామస్తులు సహకారం అందించడం జరిగింది.

# పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** సీఎం సహాయనిది పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 61మంది లబ్ధిదారులకు, 36లక్షలు 22 వేలు చెక్కులను ఆదివారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరుణాళ్ళను విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

## - కోటప్పకొండ లో పారిశుద్ధ్యం పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో పల్నాడు జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికో టేశ్వర స్వామి వార్షిక తిరుణాళ్ళ మహోత్సవా నికి విస్తృత ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట ఎమ్మెల్యే పారిశుద్ధ్య పనులను అధికారికంగా ప్రారంభించారు. తిరుణా ళ్ళకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశ మున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపా యాలు కల్పించాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ కోటప్పకొండ తిరుణాళ్ళ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యే క గుర్తింపు పొందిన ఆధ్యాత్మిక వేడుకని, భక్తులకు స్వచ్ఛమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. సమిష్టి కృషితో తిరుణాళ్ళను విజయవంతం చేయాలని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారు లను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపై ఎలాంటి రాజీ పడకూడదని, చెత్త తొలగింపు, తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగు దొడ్లు, వెలుతురు ఏర్పాట్లు వంటి అంశాలను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఆదివారం సాయంత్రం కోటప్పకొండలోని కారు పార్కింగ్ ప్రాంతం, మహా నంది పరిసరాలు, కొండపైకి వెళ్లే మెట్లు మార్గం తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా శుభ్రత పనులు చేపట్టారు. భక్తు లు ఎక్కువగా రాకపోకలు సాగించే మార్గాలను ప్రత్యేకంగా శుభ్రం చేయించి, చెత్త పేరుకుపో కుండా చర్యలు తీసుకుంటున్నారు. అవసర మైన చోట అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేశారు. తిరుణాళ్ళ సమయంలో ట్రాఫిక్ సమ స్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లను విస్త రించాలని, అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గా లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచిం చారు. అలాగే వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, తాగునీటి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు.

# అంబటి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- లేని కల్తీపై ప్రభుత్వం,పచ్చ మీడియా చేస్తున్న విష ప్రచారం.
- కూటమి కుట్రలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు.
- ఫ్లెక్సీలు తొలగించాలని ర్యాలీగా వెళ్లి సిఐకి వినతి పత్రం అందించిన డాక్టర్ గజ్జల సుధీర్




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గొడవలను రెచ్చగొడుతూ ప్రేరేపిస్తున్నారనీ, పోలీసులు చూస్తూ ఉన్నారని, ఆ బ్యానర్ లను తీసేయాల్సిన బాధ్యత పోలీసుది కాదా అని వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ప్రశ్నించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫ్లెక్సీలతో అబద్ధపు ప్రచారాన్ని విస్తృతం చేయడం వల్ల లా అండ్ ఆర్డర్ అదుపుతప్పుతోందని,నిన్న మాజీమంత్రి అంబటి రాంబాబు పై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని నాడు 2024 సెప్టెంబర్ 24న ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశాలు పెట్టి ప్రపంచంలోని వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారు. వారికి వత్తాసు పలుకుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమల తిరుపతి దేవస్థానం మెట్లను కడిగారని పచ్చ మీడియాలో అబద్ధపు ప్రచారాన్ని పదేపదే చూపించి ప్రచారం చేసి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారన్నారు. సుప్రీంకోర్టు సి బి ఐ కమిటీతో విచారణ జరిపించి తిరుమల లడ్డు ప్రసాదంలో ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పినందున చంద్రబాబు వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణ చెప్పకపోగా డైవర్షన్ పాలిటిక్స్ కి తెర లేపుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి పట్టణంలో ప్రతి గ్రామంలో బ్యానర్లు వేయిస్తూ అందులో మాజీ సీఎం ఫోటో ప్రచురించి మనం అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్నామా అంటే క్వశ్చన్ మార్క్ గానే కనిపిస్తుందని మన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగమే అమలవుతుందని దానికి ఉదాహరణ కాపు నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు ని మట్టు పెట్టేందుకు చంద్రబాబు నాయుడు అనుచరులు నిన్న చేసిన అరాచకమే ఒక ఉదాహరణ అన్నారు. పోలీసులు చూస్తూ ఉన్నారే తప్ప ఎలాంటి చర్య తీసుకోలేదని మాజీ మంత్రి ఇంటిని కార్లను ధ్వంసం చేస్తూ నిప్పు పెట్టారని అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రెడ్బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తక్షణమే పట్టణంలో ఏర్పాటు చేసిన బ్యానర్ ను తొలగించాలని సిఐ మెమొరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.



# కొండ గురునాథ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ






**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం లోని నూజెండ్ల మండలం రవ్వవరం గ్రామంలో కొండ గురునాథ స్వామి వారి తిరుణాల మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు జీవీ కి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక అర్చనలు, అభిషేకాల్లో ఆయన పాల్గొన్నారు. కొండ గురునాథ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రవ్వవరం గ్రామస్తులకు మరియు భక్తులకు తిరుణాల శుభాకాంక్షలు తెలియజేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ కూటమి నాయకులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## కాపు నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి, అక్రమ అరెస్టును ఖండించిన

### - మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఆనాడు విజయవాడ నడిబొడ్డున వంగవీటి మోహన్ రంగాని చంపించింది చంద్రబాబు నాయుడు గారేనని ఆరోపించారు. ఈ రోజు అంబటి రాంబాబు, ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఎందుకు వేస్తారని ప్రశ్నించినందుకు ఆయనపై దాడులు జరిగాయన్నారు గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఈ మేరకు మీడియాకు తెలిపారు. వాళ్ల నాయకుల ఫ్లెక్సీలు వాళ్లే వేసుకుని అభివృద్ధి శేషమని చెప్పుకుంటారు కానీ, వేరే పార్టీ వాళ్ళను ఫ్లెక్సీ వేసి హేళన చేసి, వాళ్ళను ప్రేరేపించటం చంద్రబాబు నాయుడు రాజకీయం కాదా.. దాన్ని అంబటి రాంబాబు ప్రశ్నిస్తే ఆయన మీద దాడి చేశారు. ఆయన ఒక పురుష పదం వాడారని చంపబోయారు. మరి జగన్ మోహన్ రెడ్డిని బూతులు తిట్టిన అయ్యన్నపాత్రుడు, పట్టాభి ఇలా అనేక తెలుగుదేశం నాయకులు, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ బూతులు మాట్లాడిన వారే అన్నారు. ఈరోజు వీళ్లు సత్య హరిశ్చంద్రుడు లాగా నీతులు చెబుతున్నారు. తప్పుడు పదజాలం వాడటం తప్పే.. మరి దాన్ని ఖండించాల్సింది చంద్రబాబు నాయుడు కదా.. దాన్ని ప్రోత్సహించు తుందే చంద్రబాబు నాయుడు, అసెంబ్లీ సాక్షిగా రాజశేఖర్ రెడ్డి పై మాట్లాడలేదా, మొట్టమొదటిసారి ఆంధ్రప్రదేశ్ లో ఫాక్షన్ నడిపినట్లు సోనియా గాంధీతో కలిసి జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టించింది చంద్రబాబు నాయుడు కాదా అన్నారు. రాజకీయాల్లో నేతలు ఒకరిపై ఒకరు బూతులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, దీనికి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ వంటి నేతలే కారణమని పేర్కొన్నారు. ఈరోజు అంబటి రాంబాబుకు ప్రాణహాని ఉంది. పోలీస్ స్టేషన్ లో, జైల్లో కావచ్చు, రాంబాబు పై దాడి జరగొచ్చు, అలా ప్లాన్ చేస్తున్నది తెలుగుదేశం పార్టీ, ఈ ప్రభుత్వమే దానికి బాధ్యత వహించాలి, వంగవీటి మోహన రంగానే చంపిన వాళ్లు, అంబటి రాంబాబు ఎంత? అందుకే చెబుతున్నాను ఈ ప్రభుత్వమే రాంబాబును కాపాడాలి, హైకోర్టులో కూడా వైయస్సార్పీ పిటిషన్ వేయబోతుంది. ఏది ఏమైనా ఈ నీచమైన సంస్కృతి అరికట్టాలి, వైసీపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయం పాటించాలి, ఈరోజు ఈ ఫ్లెక్సీలు, దాడులు చేస్తుంది తెలుగుదేశం పార్టీ, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, మహిళలకు ఇస్తానన్న రూ.1500 రూపాయలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను గాలికొదిలేశారని విమర్శించారు. ప్రజలలో తిరుగుబాటు వస్తుందని, ప్రజల దృష్టిని మళ్ళించడానికి చంద్రబాబు నాయుడు ఆడుతున్న నాటకాలు, ఇలాంటి దాడులు చేయిస్తున్నారని, దీనిపై వైయస్ఆర్సీపీ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేయబోతుందని తెలిపారు. ఈ ప్రభుత్వం మరో రెండు మూడు ఏళ్లలో కూలిపోవడం ఖాయమని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజాస్వామ్యం పద్ధతిలో నిరసన తెలియజేస్తూ ముందుకు పోదాం, వైయస్ఆర్సీపీ కార్యకర్తలు సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు.

# అంబటి రాంబాబుని కఠినంగా శిక్షించాలి

### పెదకూరపాడు పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం పార్టీ నేతల ఫిర్యాదు







**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్య వ్యాఖ్యలు చేసిన మంత్రి అంబటి పార్టీ రాంబాబును కఠినంగా శిక్షించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్,పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు.అసభ్య వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు పై చర్యలు తీసుకోవాలంటూ ఆదివారం పెద్దకూరపాడు లో నిరసన ప్రదర్శన చేశారు.తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పెదకూరపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సీఎంపై అసభ్య వ్యాఖ్యలు చేసిన అంబటిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు, సామాజిక సమతుల్యత కాపాడాలంటే ఇలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలు కూడా వైసీపీ నాయకుల అసలు స్వరూపాన్ని గుర్తించాలన్నారు. వైసిపి నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే ధైర్యం లేక, దృష్టి మళ్లించేందుకు ఇటువంటి నీచ వ్యాఖ్యలకు పాల్పడుతున్నారన్నారు.ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, బూతుల రాజకీయాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాదెండ్ల కల్పన, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు ముక్కెన సాగర్, మండల తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ, టిడిపి సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, ఎస్సీ సెల్ నాయకులు జంగాల ప్రసాద్ లు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## పద్మశాలి బహూత్తమ

- ❖ సంఘం అధ్యక్షులుగా గుత్తికొండ ధనుంజయరావు ఎన్నిక
- ❖ సంఘ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణ పద్మశాలియ బహూత్తమ సంఘం జనరల్ బాడీ సమావేశం ఆదివారం సంఘ అధ్యక్షులు చింతకింది కనకయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో 2019 నుండి 2025 వరకు జమా ఖర్చులను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం గత సంవత్సరం జరిగిన స్వామి వారి కళ్యాణం, గ్రామోత్సవం నిర్వహణ జమ ఖర్చులను సమావేశం ఆమోదించింది. అనంతరం సంఘం కమిటీని మార్చాలని సభ్యులంతా ముక్తకంఠంతో కోరడంతో మంగళగిరి పట్టణ పద్మశాలియ బహూత్తమ సంఘం అధ్యక్షులుగా గుత్తికొండ ధనుంజయ రావు నియమిస్తున్నట్లు సంఘం గౌరవ సలహాదారు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పూర్తిస్థాయి కమిటీని కూడా ప్రకటిస్తామని చెప్పారు. ఈనెల 13వ తేదీ శ్రీ భద్రావతి సమేత భావనారుషీస్వామి వారి కళ్యాణం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, మాజీ ఆప్కోమాజీ చైర్మన్ గంజి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేర స్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి బ్రాంచ్ అధ్యక్షులు తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్ళు, సంఘం సహాయ కార్యదర్శి, మునగపాటి వెంకటేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, వంగర లక్ష్మయ్య, జొన్నాదుల బిక్షారావ్, బిట్రా భాస్కరరావు, తిరువీదుల కిరణ్, కొల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం చిన్న రథం వద్ద శివ భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మన్నెం మాట్లాడారు. సుమారు 35 సంవత్సరాల నుంచి శివ భక్త బృందం ప్రతి నెలలో వచ్చే మొదటి ఆదివారం భక్తులకు అన్నదానం కార్యక్రమం కొనసాగించుకుంటూ రావడం అభినందనీయమన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ భక్త బృందం ప్రతినిధులు గుండా రామకృష్ణ, టీడీపీ నాయకులు బైరబోయిన శ్రీనివాసరావు, భక్త బృందం ప్రతినిధులు కుర్రి వెంకటరెడ్డి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ డాక్టర్ హాస్పిటల్ 200 ఉచిత మెడికల్ క్యాంపు



**తాడికొండ మేజర్ న్యూస్ :** నేటి రోజుల్లో పేద, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఆలోచనతో మదన పడుతున్న సమయంలో ఆర్ డాక్టర్ జనరల్ హాస్పిటల్ గోరంట్ల ఆధ్వర్యంలో ఇప్పటివరకు 199 ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించామని ఆర్ డాక్టర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రమేష్ యనమల తెలియజేశారు. ఆదివారం నాడు రెంటపాలెం గ్రామంలో 200వ ఉచిత మెడికల్ క్యాంపును గ్రామవాసి సాంబశివరావు మనీషా దంపతుల సహకారంతో సుమారు 250 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు. అదే విధంగా గుంటూరులో గోరంట్ల లో ఉన్న ఆర్ హాస్పిటల్ నందు పేదలకు ఉచిత ఓపితోపాటు ల్యాబ్ టెస్టులు, ఎక్సరే, ఈసీజీ, వంటివి అన్నీ ఉచితంగా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులు ఎటువంటి లాభాలు చూసుకోకుండా నిర్వహించటం ఎంతో సంతృప్తిని ఇస్తుందని, పేద మధ్యతరగతి కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం నిర్వహించిన 200వ క్యాంపు నందు డాక్టర్ రమేష్ యనమలతో పాటు, డాక్టర్ మౌర్య,డాక్టర్ పల్లవి, డాక్టర్ కిషోర్, డాక్టర్ శ్రీలక్ష్మి, ఆర్ డాక్టర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యడ్లపాడు జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. స్థానిక పోలీసులు తెలుపుతున్న వివరాల ప్రకారం చెన్నై నుంచి విజయవాడ వైపు వెళ్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ (TN 52 H 9681) డ్రైవర్ అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ రహదారి డివైడర్లో మొక్కలకు నీరు పోస్తున్న వాటర్ ట్యాంకర్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లారీలో ప్రయాణిస్తున్న నాగమ్మ అనే మహిళా కూలీ తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. ప్రమాద ప్రభావంతో లారీ కేబిన్ తీవ్రంగా దెబ్బతిని, వాహనం రహదారి పక్కన పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ కేబిన్లో చిక్కుకుపోయాడు. సమాచారం అందిన వెంటనే ఎడ్లపాడు ఎస్ఐ టి శివరామకృష్ణ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని, స్థానికుల సహకారంతో డ్రైవర్ను రక్షించి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శివరామకృష్ణ తెలిపారు.

## డొంక రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన




**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని శృంగారపురం గ్రామంలో ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చొరవతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో డొంక రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు 5 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణం వలన గ్రామం లోని ప్రజలకు రైతన్నకు ఎంతో ఉపయోగపడుతుందని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దేశం పార్టీ అధ్యక్షులు ఎలవర్తి అంకమయ్య, ఆర్ రవీంద్రనాథ్ ఠాగూర్, వి మాధవరావు గౌడ్, రెడ్డి వెంకట్రావు, జూపల్లి వెంకటేశ్వరరావు, ఎం కోటయ్య, మహేష్, కే రమేష్, వై మోహన్, జి సునీల్, కే శ్రీనివాసరావు, ఎం ఆంజనేయులు, తులసీరామ్, కె కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి : లోకం భాస్కర రావు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** గ్రామీణ పేదలకు నష్టం చేసే కొత్త గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేయాలని కోరుతూ నేడు తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు. లోకం భాస్కరావు పిలుపునిచ్చారు.. ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే ధర్నా కు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం నాయకులు లోకం భాస్కర్ రావు పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి తెప్పోత్సవం



మంగళగిరి మేజర్ న్యూస్ : నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తెప్పోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి సందర్భంగా సీతానగరం కృష్ణానదిలో జరిగిన లక్ష్మీ నరసింహ స్వామి వారి తెప్పోత్సవానికి దుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణమూర్తి, కార్యనిర్వాహణాధికారిని శ్రీను నాయక్ విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహ స్వామి దేవస్థానం ఈఓ కోగంటి సునీల్ కుమార్ తో పాటు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మురుగునీరు పారుదలకు ఆటంకం లేకుండా చూడండి



తెనాలి మేజర్ న్యూస్ : మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు 32 వార్డు లోని యడ్ల లింగయ్య కాలనీ జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆ ప్రాంతంలో రైల్వే ట్రాక్ క్రింద కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నందున మురుగు నీరుపారుదలలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేశారు. ప్రధాన కాలువలో నీటిపారుదలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తోడుతున్న పనులను పరిశీలించారు. మురుగునీరు రోడ్లపైకి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## కాలుజారి నీటి కుంటలో పడి బాబురావు మృతి



పెదకూరపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బలుసు పాడు గ్రామానికి చెందిన గంజి మాల బాబురావు ఆదివారం ఉదయం గేదెలకు మేత నిమిత్తం పొలానికి వెళ్లి నీటి కుంటలో జారిపడి మృతి చెందినట్లు వారి బంధువులు గంజి మాల విజయ్ బాబు తెలిపారు. మేతకు వెళ్లిన వ్యక్తి ఎంతవరకు రాకపోవడంతో అనుమానం వచ్చి పరిసర ప్రాంతాలు పరిశీలించామని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. పక్కనే ఉన్న నీటి కుంటలో కాలు జారిపడి మృతి చెంది నట్లు గుర్తించారు. విషయాన్ని పెదకూరపాడు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా ఎస్సై గిరిబాబు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం అమరావతి మృతదేహాన్ని తరలించారు.

## హుస్సేనగరం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



పెదకూరపాడు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హుస్సేన్ నగరం గ్రామం లో నెల్లూరి మల్లికార్జునరావు,మంచాల రమేష్, కోట సైదయ్య మెమోరియల్ నేత్ర వైద్యశాల సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ వచ్చి కళ్ళ పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ స్మిమిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ద్వారా కంటి ఆపరేషన్స్ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సత్తెనపల్లి ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

## శేషారావుకు ఉత్తమ రైతు పురస్కారం



పెదకూరపాడు మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రకృతి వ్యవసాయంలో గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారాన్ని దర్శి శేషారావుకు ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ చైర్మన్ విజయ్ కుమార్, పరుచూరు ఎమ్మెల్యే సాంబశివరావు చేతుల మీదుగా అందించారు. ఆదివారం గోపుత్ర ప్రకృతి రైతు సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రకృతి వ్యవసాయంలో ప్రయోగాలు చేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు శేషారావు పురస్కారం అందించారు. పలువురు శేషారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ దక్షిణ భారత కోఆర్డినేటర్ రంజాన్ షరీఫ్, నాగరాజు, చల్లా నాగేశ్వరరావు, సూర్య కళ, ఇంకా పలువురు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు



- అంబటి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
- అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన చదలవాడ

నరసరావుపేట మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు చేయడం నేరమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నరసరావుపేటలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని కానీ వ్యక్తిగతంగా దూషించడం సంస్కారహీన రాజకీయాలకు నిదర్శ నమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు గత ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారు. వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పినా కూడా కొంత మంది నేతలు తమ పద్ధతిని మార్చుకోలేదు. ప్రజల తీర్పు ను గౌరవించకుండా, ఇంకా అదే అహంకార ధోరణితో మాట్లాడటం దురదృష్టకరం అని డాక్టర్ అరవింద బాబు మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకు డని అలాంటి నాయకుడిపై అవాకులు చవా కులు మాట్లాడటం వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరుతనాన్ని వెల్లడిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై మాట్లాడా ల్సిన వారు వ్యక్తిగత దూషణలకే పరిమితమవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన అంబటి రాంబాబు కు హెచ్చరిక చేశారు. నోరు అదుపు లో పెట్టుకొని బాధ్యతాయుతంగా మాట్లాడాలి. లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టమైన హెచ్చరిక చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసంతో అధికారంలోకి వచ్చిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడే వారిని ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే అన్నారు.

## అంబటి దిష్టి బొమ్మ దహనం

### అంబటి వ్యాఖ్యలపై నిరసన తెలిపి టీడీపీ నాయకులు



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : అంబటి రాంబాబు గుంటూరులో శనివారం చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని, కామాంధుడు, మదాందుడు, నీచుడు, నికృష్టుడివి, ఐన నిన్ను, క్రమశిక్షణకు మారుపేరైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నీకు గుణపాఠం చెప్పే పరిస్థితి వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం అంబటి వాక్యాలకు నిరసనగా పలుచోట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన దిష్టిబొమ్మలు దగ్ధం చేయటం తాలూకా సెంటర్లో నిరసన కార్యక్రమం చేశారు.అంబటి నీ వ్యాఖ్యలు ఎంత తీవ్రమైనవో, టిడిపి కార్యకర్తలు మనోభావాలను ఎంత దెబ్బతీశాయో తెలుసుకొని మరొక్కసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నాం అని టీడీపీ నాయకులు సయ్యద్ పెద కరి ముల్లా అన్నారు, కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి తెదేపా రాష్ట్ర నాయకులు చౌటా శ్రీనివాసరావు, పూజల వెంకట కోటయ్య, తవిటి భావనారాయణ తదితరులున్నారు.

## అంబటి ఇంటి పై దాడి

### కూటమి అరాచక పాలన కు నిదర్శనం : వైసిపి యూత్ కన్వీనర్ అశోక్



దాచేపల్లి మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి పై దాడి చేయటం కూటమి పాలన అరాచకానికి నిదర్శనమని పల్నాడు జిల్లా దాచేపల్లి మండల వైసీపీ యూత్ కన్వీనర్ జక్కా అశోక్ అన్నారు. ఈ మేరకు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ అంబటి రాంబాబు ఇంటి పై తెదేపా శ్రేణులు దాడికి పాల్పడ్డాన్ని తీవ్రంగా ఖండించారు. తిరుమల కల్తీ లడ్డు పై సిట్ నివేదిక లో ఎలాంటి జంతు కొవ్వులు కలవలేదని తేల్చడం తో కూటమి నాయకులు జీర్ణించుకోలేక పోయారన్నారు. సిబిఐ అత్యుత్తమ దర్యాప్తు సంస్థ అనే చెప్పే మీరే అదే సంస్థ ఇచ్చిన నివేదిక కు వక్రభాష్యం చెబుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై విష ప్రచారం చేస్తూ ఫ్లెక్సీలు వేయడం మీ కు సంస్కారానికి నిదర్శనమని అశోక్ ధ్వజమెత్తారు. రాష్ట్ర చరిత్ర లో ఇలాంటి రాజకీయాలు ఇప్పటి వరకు చూడలేదని రాజకీయ అనుభవజ్ఞులు చెబుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి కేసులు పెట్టాలి, దాడులు ఎలా చేయాలనే కుతంత్రం తప్పితే ఇప్పటి వరకు ప్రజలకు చేసిన మేలు ఏమి లేదన్నారు. మంచి ప్రభుత్వం అంటే ప్రతిపక్ష నాయకుల ఇళ్ళ ను ధ్వంసం చేయటమేనా అంటూ అశోక్ ప్రశ్నించారు. మీరు ఎన్ని దాడులు చేస్తే మేం అంతా బలపడతామని అశోక్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ఆ దేవుడి రాత నుంచి ఎవరూ తప్పించుకోలేరని అశోక్ పేర్కొన్నారు.

## రాధా గోవింద మందిరంలో ప్రత్యేక పూజలు



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ రాధా గోవింద మందిరంలో నిర్వహించిన శ్రీకృష్ణ బలరామ్ స్వామి యొక్క ప్రత్యేక పూజా కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆయన సతీమణి శ్రీమతి జ్యోతిర్మయి పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సుఖశాంతులు, ఐశ్వర్యం మరియు ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసం బ్రహ్మారెడ్డి పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ నంబూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయరామిరెడ్డి స్థానిక పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో మాజీ ఎంపీపీ గోపిరెడ్డి

- ఎమ్మెల్యే సీటు ఇప్పిస్తానని హామీ
- నగదు తీసుకుని మోసం చేశారంటూ ఫిర్యాదు

మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి మాజీ ఎంపీపీ మున్నంగి గోపిరెడ్డిని కర్నూలు పట్టణ 3వ పోలీస్ స్టేషన్ పోలీసులు శనివారం మంగళగిరిలో అదుపులోకి తీసుకున్న ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు కర్నూలు పట్టణానికి చెందిన నేశిపోగు కిరణ్మయికి కర్నూలు పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యే సీటు ఇప్పిస్తానంటూ కర్నూలుకు చెందిన అజయ్ మాథ్యూ, మంగళగిరికి చెందిన మాజీ ఎంపీపీ గోపిరెడ్డిలు మూడు కోట్ల రూపాయలు తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో ఎక్కడా ఎమ్మెల్యే సీటు ఇప్పించకపోవడంతో తన డబ్బును తిరిగి ఇవ్వమని నేశిపోగు కిరణ్మయి కోరింది. వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో కర్నూలు పట్టణం 3వ పోలీస్టేషన్లో ఆమె ఇటీవల ఫిర్యాదు చేసింది. జనవరి 30వ తేదీన కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా మంగళగిరిలో నివాసముంటున్న మున్నంగి గోపిరెడ్డిని శనివారం అదుపులోకి తీసుకుని కర్నూలు కు తీసుకువెళ్లి విచారిస్తున్నట్లు సమాచారం. కాగా నేసిపోగు కిరణ్మయి అనే మహిళ పెట్టిన కేసుతో తనకు ఏ విధమైన సంబంధం లేదని, తన అరెస్ట్ విషయం అసత్య ప్రచారమని మాజీ ఎంపీపీ గోపిరెడ్డి తెలిపారు.

# రావిపాడులో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ







**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం ఘనంగా ప్రారంభిం చారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించా లనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానికులు భారీగా హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య సేవలు అందు బాటులో ఉండటం ఎంతో ముఖ్యమని, ముందస్తు పరీక్షల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఇటువంటి వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ నల్లమోతు ప్రవీణ్, డాక్టర్ మెడబలిమి సౌమ్య తదితరులు పాల్గొని రోగులకు సమగ్ర వైద్య సేవలు అందించారు. న్యూరాలజీ, నెఫ్రాలజీ, షుగర్ పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి వైద్య సలహాలు ఇచ్చారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్న వారికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స విధానాలను వివరించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి తరలివచ్చి వైద్యుల సేవలను వినియోగించుకున్నారు. వృద్ధులు, మహిళలు, యువత ఇలా అన్ని వయస్సుల వారు పాల్గొన డంతో శిబిరం సందడిగా మారింది. పలు ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం లో ఈ శిబిరం ఉపయోగపడిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించడం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రజలకు నిపుణుల వైద్య సేవలు అందించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కన్యధార రాజు, పూదోట సునీల్ కుమార్, పూదోట పౌల్ రాజు, పూదోట హృదయ రాజు, మల్లవరపు ఫ్రాన్సిస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతికి బడ్జెట్లో నిధుల కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో అమరావతి నిర్మాణానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక వస్తుల కల్పనకు నిధుల కేటాయింపుపై ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 1128.91 కోట్లు (ఏడిబి) నిధులు కేటాయింపుతో రాజధాని అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పట్టణ అభివృద్ధికి రూ. 800 కోట్లు, గ్రామీణ రోడ్లకు 500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లు నిధుల కేటాయింపు సంతోషకరమన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి ఆంధ్రుల కళ అని, రాజధాని నిర్మాణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని అన్నారు. అమరావతి రాజధాని ఏర్పాటు చేసి ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు తెచ్చి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వాస్తా అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తుంటే జగన్, వైసిపి నేతలు "అమరావతి విజన్"ను అధికార దాహంతో నాశనం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, వారి చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తే పుట్టగతులు ఉండవలన్నారు. ఒక్క అవకాశం అని ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే జగన్ రాష్ట్రాన్ని లూటీ చేశారని అన్నారు. ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేకుండా, రాజకీయాలంటే విలువలు తెలియని వ్యక్తులు ఉండటం దురదృష్టకరమని, సీఎం చంద్రబాబు నాయుడును దూషించిన సంస్కారహీనుడు, నీచుడు అంబటి రాంబాబుని రాష్ట్ర బహిష్కరణ చేయాల్సి ఉందన్నారు.

# కూటమిపాలనలో రాష్ట్రం రావణకాష్టంలా తయారైంది

**- అంబటి రాంబాబు దాడి పై పోలీస్ వ్యవస్థ వైఫల్యమే**

**- అంబటి రాంబాబు పై దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి అంబటి రాంబాబు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థి తులపై ఆవేదన వ్యక్తం చేశారు. కూటమిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రావణకాష్టంగా మారిందని, ఇక్కడ ఆటవిక రాజ్యం కొనసాగుతుందని రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. మనందరం పాకిస్తాన్లో లేదా ఆఫ్ఘనిస్థాన్ లో ఉన్నా మా? అన్నది అర్థం కావడం లేదని ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. లడ్డు ప్రసాదం వ్యవహారం లో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి పూజా కార్యక్రమం చేసుకొని వస్తుంటే అంబటి రాంబాబు పై సుమారు 2000 మంది తెలుగుదేశం కార్యకర్తలను వివిధ నియోజకవర్గాల నుంచి సమీకరించి ఆయన కారు పై కలలు రాడ్లతో దాడి చేశారని మరియు ఇంటి పై దాడి చేసి ఇంటిని ధ్వంసం చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై సైతం దాడులు చేశారని, పోలీసులు అక్కడే ఉండి ప్రేక్షకు పాత్ర వహించారని కనీసం ఈ ఈ దాడులను ఆపడానికి కూడా ప్రయత్నించలేదని , అంబటి రాంబాబు పై జరిగిన ఈ దాడి పూర్తిగా పోలీసు వ్యవస్థ వైఫల్యం అని అన్నారు.బొల్లా బ్రహ్మనాయుడు , విడుదల రజనీ పై ఇటువంటి దాడులు జరిగాయని, రాష్ట్రం లో రాక్షస పాలన జరుగుతుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ ఆరోపణలపై విచారణ జరిపించాలని, లడ్డు వివాదం పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను అంబటి రాంబాబు చింపి వేస్తారని అనుమానంతో నే ఈ దాడికి పాల్పడ్డారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం వ్యవహారానికి సంబంధించి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమం ముగించుకొని వస్తుండగా అంబటి రాంబాబు కారుపై టిడిపి నాయకులు దాడి చేసి వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఈ దాడిలో అంబటి రాంబాబు భావోద్వేగానికి లోనై కొన్ని మాటలు మాట్లాడారని అయితే ఆ వ్యాఖ్యలకు సంబంధించి వెంటనే క్షమాపణలు కూడా చెప్పారు. టిడిపి నాయకులు శాంతించకుండా వేల సంఖ్యలో కార్యకర్తలను వివిధ నియోజకవర్గాల నుంచి వేలాదిమంది తెలుగుదేశం కార్యకర్తలను సమీకరించి ఆయన ఇంటిపై దాడికి పాల్పడ్డారని ఆయన కారును కూడా తగలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని బాధ్యతయుతమైన పదవులో ఉండి ఉద్రిక్తతలు పెంచే విధంగా మాట్లా డటం సరికాదని తెలియజేశారు. అంబటి రాంబాబు కి వారి కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని వారికి తక్షణమే ప్రభుత్వం తగిన భద్రత కల్పించా లని కోరారు. అంబటి రాంబాబు కి ఏదైనా జరిగితే తెలుగుదేశం పార్టీ మరియు లోకేష్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇటువంటి దౌర్జన్య సంఘటనలు జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ సంఘటనని తీవ్రంగా ఖండిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యావత్తు అంబటి రాంబాబు కి సంఘీభావంగా నిలబడుతుందని తెలియజేశారు. తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో కూటమి పెద్దలు చేసిన ఆరోపణలు ప్రజలు చీదరించుకునే పరిస్థితికి వచ్చారని, ఈ విషయాన్ని పూర్తిగా డైవర్ట్ చేయాలంటే ఇటువంటి సంఘటన చేయాలని చెప్పే ఒక దురుద్దేశంతో ప్రణాళిక ప్రకారం వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలను సేకరించి ఒక పథకం ప్రకారం అంబటి రాంబాబు మీద దాడి చేశారని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు.

# 26 మంది చిన్నారులకు శిశు ఆధార్





**మంగళగిరి,మేజర్ న్యూస్:** నగరంలోని రాజీవ్ గృహకల్ప రోడ్డు లియో కమ్యూనికేషన్స్ వద్ద ఆదివారం నిర్వహించిన ఉచిత శిశు ఆధార్ శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళగిరి పట్టణం, మండల పరిధిలోని గ్రామాలతో పాటు రాజధాని గ్రామాల నుంచి ప్రజలు విచ్చేసి ఐదు సంవత్సరాల లోపు తమ పిల్లలకు ఆధార్ తీయించుకున్నారు. పలువురు తమ ఆధార్ తో ఫోన్ నంబర్లను లింక్ చేయించుకున్నారు. ఆధార్ సెంటర్ నిర్వాహకులు కుమ్మరి అనిల్ కుమార్ 26 మంది పిల్లలకు శిశు ఆధార్ నమోదు చేశారు.

# నేరాలకు దూరంగా ఉండి, శాంతియుత జీవనం గడపండి

## పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** నేరాలకు దూరంగా ఉండి, సమాజంలో శాంతియుత జీవనం గడపాలని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు సూచించారు. ఆదివారం పట్టణ పరిధిలోని రౌడీషీటర్లకు స్టేషన్లో ఆయన ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నేర జీవితం భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. చట్టబద్ధమైన మార్గంలో జీవనం సాగిస్తూ మార్పు కోసం ముందుకు రావాలని పల్నాడు పోలీసులు ఈ కౌన్సెలింగ్ ద్వారా స్పష్టమైన సందేశం ఇచ్చారు. నేరాలకు దూరంగా ఉన్న వారిని గమనించి వారిపై రౌడీషీట్ ఎత్తివేస్తామన్నారు.

# సీఎం చంద్రబాబుకి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిందే ఎంపీ లావు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు చేసిన అసభ్య పదజాలం అత్యంత దారుణమని దీనికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ధ్వజమెత్తారు. ఆదివారం నాడు ఢిల్లీలో ఎంపీ కృష్ణదేవరా యలు మాట్లాడారు. మంత్రి హోదాను నిర్వ హించిన వ్యక్తి ఇలా నడుచుకోవడమ నేది వైయస్సార్ పార్టీ సంస్కృతికి నిదర్శనం. దూషించే వారికి దోచి పెట్టే వారికే పార్టీలో ఎదుగుదల, పదవులు అనే విచిత్ర సంస్కృతి వైసీపీలో ఉంది. గత ప్రభుత్వంలో ఇలాంటి వారినే హోదాల్లోకి తీసుకున్నారనేది వారి కార్యకర్తలు, నాయకులు చెప్పుకుంటున్న మాటలని అన్నారు. తిడితేనో, జైలుకెళ్తేనో గుర్తింపు వస్తుందనే భావన వైసీపీది. సాను భూతిని పొందాలని వైసిపి నాయకులనుకుంటే అదంతా తప్పేనని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజలు వాళ్ళని క్షమించరు. చెత్త పనులు, చెత్త వాగుడు వాగిన వారికి 2024 లో ప్రజలే గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. అయినా వారిలో మార్పు రావటం లేదు. రాజకీయాల్లో ఉన్నప్పుడు నాయకులు హుందాగా నడుచు కోవాలి ఏది ధర్మం? ఏది న్యాయం? ఆలోచించు కొని ఇది కరెక్టేనా అని మాట్లాడాలన్నారు. ప్రజలు కూడా తప్పు చేసే వారిని క్షమిస్తూ, సానుభూతి చూపిస్తూ, జేజేలు కొట్టినంత కాలం ఈ విపరీత ధోరణికి మార్పు రాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు.

**ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116**

## మినీ గోకులం ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మాచవరం, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలంలోని మల్లవోలు గ్రామం నందు "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం – ఆంధ్రప్రదేశ్" ద్వారా రైతు కూరాకుల సుబ్బయ్య సాంక్షన్ అయ్యి నూతనంగా నిర్మించిన మినీ గోకులం ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు (వాసు), మాజీ సర్పంచ్ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ వెంకట నరసయ్య, గోపాల్ రావు, మంగళగిరి శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి 33వ కళ్యాణ మహోత్సవం. ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ,మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం మల్లవోలు గ్రామం నందు కొలువైయున్న శ్రీ రాజ్యలక్ష్మి సహిత లక్ష్మీనరసింహ స్వామి వారి 33వ వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయ నిర్మాణంలో టిడిపి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. కళ్యాణ్ మండపం కట్టడంలోనూ, దేవాలయం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం సహాయ సహకారాలతో అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి 33వ కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరుపుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, మల్లవోలు టిడిపి సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు (వాసు), పిల్లట్ల సర్పంచ్ ఎల్ శివ పార్వతి సాంబశివరావు, మల్లవోలు మాజీ సర్పంచ్ మల్లికార్జునరావు, బడుగుల శ్రీను, మాజీ ఎంపీటీసీలు బి. సత్యనారాయణ రాజు, వెంకట నరసయ్య, సిహెచ్ బ్రహ్మయ్య, గోపాల్ రావు, ఎన్ శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, మంగళగిరి శ్రీనివాసరావు, మల్లవోలు, పిల్లోట్ల, ఎస్సీ ఎస్టీ నాయకులు , కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జాతీయ కౌన్సిల్ సమావేశాలు




**గుంటూరు మేజర్ న్యూస్ :** అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సమావేశాల్లో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. మధ్యాహ్నం నంబూరు గీతాంజలి పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నీరు–మీరు నృత్యరూపక ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది, రైతులు వారు పడే కష్టాలను నృత్యరూపకం ద్వారా అందించిన సందేశం ఆకట్టుకుంది. సాయంత్రం పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రభుత్వ ఉపాధ్యాయుల బృందం కోలాటం ప్రదర్శించారు. అణగారిన జీవితంలో అక్షర దారి, పొద్దయి పొడిచెను చదువుల జెండగ మారి! మహిళలకు సంకెళ్లు వేసిన కాలంలో చదువును ఆయుధంగా మార్చి వెలుగు నింపిన గొప్ప మనిషి ని ఈ కోలాటం ప్రదర్శన ద్వారా కీర్తించారు. భూమి మాయమవుతుంది ఓరన్నో రైతు మాయమవుతున్నాడు అంటూ సాగిన మరో ప్రదర్శన రైతుల దయనందిన జీవితానికి అద్దం పడుతోంది. సాగు భూమి తగ్గిపోతున్న తరుణంలో వ్యవసాయంలో చోటుచేసుకున్న మార్పులు భూమి రియల్ ఎస్టేట్ గా మారుతున్న పరిస్థితులకు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నూతలపాటి కాళిదాసు, జెవివి నాయకులు వివికె సురేష్, జి వెంకట్రావు సమన్వయం చేశారు.

## అక్రమ అరెస్టులతో భయపడేది లేదు అంబటి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### – పల్నాడు జిల్లా వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి.




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కర్రాలతో దాడులు చేస్తేనో, అక్రమ అరెస్టులు చేశానో, వైయస్ఆర్సీపీ నాయకులు గాని కార్యకర్తలు గాని భయపడి ఇంతటితో ఆగుతారనుకుంటే మీ భ్రమేనని.., మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఏమి జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హసంతి స్పష్టం చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి నీచమైన సంఘటనలు ఘోరాలను మనం చూస్తున్నాం అని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మీద గాని, మాజీమంత్రి విడదల రజిని మీద గాని నిన్న మాజీ మంత్రి రాంబాబు, మీద గాని జరిగిన దాడిని ఖండిస్తున్నామని ఆయన అరెస్టు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని హసంతి అన్నారు. గుంటూరు సంఘటనలో భాగంగా సత్తెనపల్లికి చెందిన టిడిపి మహిళ నాయకురాలు, ప్రస్తుత గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనా దేవి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు ను రాంబాబు అన్న మాటలు అక్కడ జరుగుతున్న సంఘటన సమయంలో ఉద్రేకపూర్వకంగా వచ్చివన్నారు. అలా మాట్లాడ కూడదని నా మాటలు వెనక్కి తీసుకుంటున్నానని మీడియా సమావేశంలో రాంబాబు అన్నారని, అయినా కూడా రాంబాబు ని అరెస్టు చేయటం ప్రజాస్వామ్యంలో దుర్మార్గమైన చర్య అన్నారు. 2029 లో జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకుంటామని నియోజకవర్గంలో లో గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలియజేశారు. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొణతం స్వాతి మాట్లాడుతూ మాజీ మంత్రి రెండుసార్లు ఎమ్మెల్యే గా చేసిన రాంబాబు మీద దాడిని మేము ఖండిస్తున్నామని వారి ఇంటి పై దాడి చేసి కార్లను ఇంటిని తగులు పెట్టడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. కర్రలతో, రాడ్లతో దాడులు చేయడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. సత్తెనపల్లి లో వందనా దేవి రాజకీయాలు చెల్లట్లేదు అని చెప్పి గుంటూరు లో ఎమ్మెల్యే గల్లా మాధవి దగ్గర ప్యాకేజీ స్టార్ గా చలామణి అవుతున్నారని గుంటూరులో అందరూ అనుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి , పట్టణ మహిళా అధ్యక్షురాలు 12వ వార్డు కౌన్సిలర్ లోకా కళ్యాణి , సీనియర్ నాయకులు భవనం శివమ్మ , బండారు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**తెనాలి, మేజర్ న్యూస్ :** మద్యానికి బానిసైన కూలీ డబ్బు దొరకక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. త్రీ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని సీఎం కాలనీకి చెందిన కూలీ దేవరకొండ వెంకటేష్(32)కు 12 ఏళ్ల క్రితం వివాహమై భార్య, పిల్లలతో కలసి తాడేపల్లిలో నివసించేవాడు. మద్యానికి బానిసైన అతను తరచూ భార్యతో ఘర్షణ పడుతూ ఉండేవాడు. ఆరు నెలల క్రితం కుమారుడితో వచ్చి సీఎం కాలనీలో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. జనవరి 30న మద్యానికి డబ్బులు కావాలని తల్లిదండ్రులను అడిగగా వారు లేవని చెప్పారు. ఎలుకల మందు తిన్న అతని 31 ఉదయం కడుపులో మంటగా ఉందని చెప్పడంతో కుటుంబసభ్యులు తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మతి చెందాడు. వైద్యశాల నుండి వచ్చిన సమాచారంతో త్రీ టౌన్ పోలీసులు అనుమానాస్పద మతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భార్య హత్యకేసులో భర్త అరెస్ట్

**తెనాలి, మేజర్ న్యూస్ :** భార్య హత్య కేసులో భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణంలోని రామలింగేశ్వరపేట పాత డిపో ప్రాంతానికి చెందిన బండా శిరీషను ఆమె భర్త సాయిబాబు గత నెల 27న హత్య చేశాడు. అనుమానంతో హత్య చేసినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడిని శనివారం రాత్రి పొద్దుపోయాక అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు.